# Official Spokesperson's response to media queries on China’s Land Boundary Law

October 27, 2021

# చైనాకు చెందిన భూ సరిహద్దు చట్టంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

అక్టోబర్ 27, 2021

**చైనాకు చెందిన భూ సరిహద్దు చట్టంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అరిందమ్ బాగ్చి ఈ విధంగా పేర్కొన్నారు:**

“చైనా 2021 అక్టోబర్ 23న కొత్త “భూ సరిహద్దు చట్టాన్ని” ఆమోదించిన విషయం మా దృష్టికి వచ్చింది. ఇతర అంశాలతో పాటు భూ సరిహద్దు వ్యవహారాలపై విదేశాలతో కుదిరిన లేదా ఉమ్మడిగా అంగీకరించిన ఒప్పందాలకు చైనా కట్టుబడి ఉంటుందని ఈ చట్టం చెబుతోంది. సరిహద్దు ప్రాంతాల్లోని జిల్లాల పునర్వ్యవస్థీకరణను చేపట్టేందుకు కూడా ఇందులో నిబంధనలను పొందుపరిచారు.

సరిహద్దు సమస్యను భారత్ మరియు చైనా ఇప్పటికీ పరిష్కరించుకోలేదన్న విషయాన్ని గమనించాలి. సరిహద్దు సమస్యకు సమాన ప్రాతిపదికతో కూడిన సంప్రదింపుల ద్వారా న్యాయమైన, సహేతుకమైన అలాగే పరస్పరం ఆమోదయోగ్యమైన పరిష్కారానికి ఇరు పక్షాలు అంగీకరించాయి. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ (ఎల్ఏసీ) వెంబడి శాంతి మరియు ప్రశాంతతలను కొనసాగించేందుకు తాత్కాలికంగా పలు ద్వైపాక్షిక ఒప్పందాలు, ప్రోటోకాల్స్ అలాగే ఏర్పాట్లను కూడా మేము ఖరారు చేసుకున్నాము.

ఈ నేపథ్యంలో, సరిహద్దు నిర్వహణతో పాటు సరిహద్దు సమస్యపై మన మధ్య ఇప్పటికే ఉన్న ద్వైపాక్షిక ఒప్పందాలు, ఏర్పాట్లపై ప్రభావం చూపించే విధంగా చట్టాన్ని తీసుకురావడానికి సంబంధించి చైనా తీసుకున్న ఏకపక్ష నిర్ణయం మాకు ఆందోళన కలిగిస్తోంది. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని ఎల్ఏసీ వెంబడి సరిహద్దు సమస్య లేదా శాంతి మరియు ప్రశాంతతలను కొనసాగించడానికి సంబంధించి ఇరు పక్షాలు ఇప్పటికే గతంలో చేసుకున్న ఏర్పాట్లపై ఇటువంటి ఏకపక్ష చర్య అనేది ఎలాంటి ప్రభావం చూపదు. భారత్-చైనా సరిహద్దు ప్రాంతాల్లోని పరిస్థితులను ఏకపక్షంగా మార్చగలిగే అవకాశం ఉన్న ఈ చట్టం సాకుతో చైనా ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉంటుందని కూడా మేము భావిస్తున్నాము.

అదేవిధంగా, ఈ కొత్త చట్టాన్ని ఆమోదించడం అనేది 1963 నాటి చైనా పాకిస్థాన్ "సరిహద్దు ఒప్పందం"గా పిలవబడే దానికి ఎటువంటి చట్టబద్ధతను ఇవ్వదు, అది చట్టవిరుద్ధమైనదని అలాగే చెల్లుబాటు కాని ఒప్పందం అంటూ భారత ప్రభుత్వం చేస్తున్న తన స్థిరమైన వాదనకు కట్టుబడి ఉంది."

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 27, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.